## రిపోర్టర్లు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం

మరిన్ని వివరాలకు సంప్రదించగలరు
8125972476

క్విక్ టుడే

quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక




EDITOR : GILLALA BUCHI REDDY. 8125972476 | మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక 36 | సోమవారం 20 అక్టోబర్ 2025 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

# భూసమస్యలకు శాశ్వత పరిష్కారం

**భూసమస్యలకు శాశ్వత పరిష్కారం**

**రైతుకు అన్యాయం చేస్తే కుటుంబ సభ్యులకు అన్యాయం చేసినట్టే**

**లైసెన్స్‌డ్ సర్వేయర్లుగా శిక్షణ పొందిన అభ్యర్థులతో సీఎం రేవంత్ రెడ్డి**

**శిల్పకళా వేదికలో లైసెన్స్‌లను అందజేసిన సీఎం**



**హైదరాబాద్, అక్టోబర్19 (క్విక్ టుడే న్యూస్):** తెలంగాణలో రైతులకు అండగా ఉంటూ వారికి సంబంధించిన భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాల్సిన గురుతరమైన బాధ్యత లైసెన్స్ పొందిన సర్వేయర్లపై ఉందని ముఖ్యమంత్రి చెప్పారు. లైసెన్స్ పొందిన సర్వేయర్లు తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.హైదరాబాద్ శిల్పకళా వేదికలో లైసెన్స్ సర్వేయర్లుగా శిక్షణ పొందిన అభ్యర్థులకు లైసెన్స్‌ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి, మంత్రి పొంగులేటితో కలిసి పాల్గొన్నారు. శిక్షణ పొందిన సర్వేయర్లకు లైసెన్స్‌లను పంపిణీ చేసే కార్యక్రమాన్ని

మిగతా 2లో



# అయోధ్యలో దీపోత్సవం రికార్డు

**2,6,17,215 దీపాలను వెలిగించి గిన్నీస్ చరిత్ర**

**లక్నో, అక్టోబర్19:** దీపావళి పండుగ వేళ శ్రీరాముడు కొలువైన అయోధ్యలో దీపోత్సవం కనులపండువగా జరిగింది. వేలాదిగా తరలివచ్చిన భక్తులు 26 లక్షలకు పైగా దివ్వెలను వెలిగించారు. ఇంత భారీ మొత్తంలో దీపాలను వెలిగించడం భారీ జనసందోహంతో హారతి కార్యక్రమం నిర్వహించడం ద్వారా రెండు ప్రపంచ రికార్డులు ఈ పవిత్ర నగరానికి దాసోహమయ్యాయి. భక్తిపారవశ్యంతో

మిగతా 2లో



## సదర్.. యాదవ సోదరుల ఖదర్

**తెలంగాణలో యాదవులకు సముచిత స్థానం**

**సదర్ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్, అక్టోబర్19 (క్విక్ టుడే న్యూస్):** హైదరాబాద్‌లో శ్రీకృష్ణ సదర్ సమ్మేళన్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగిన సదర్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

మిగతా 2లో

## 21ఏళ్లకే ఎమ్మెల్యే, ఎంపీ


**ఇందుకు అసెంబ్లీలో తీర్మానం చేస్తాం**

రాజీవ్‌గాంధీ సద్భావన యాత్ర సంస్మరణ సభలో సీఎం రేవంత్ రెడ్డి

2

## పాక్-ఆఫ్గాన్ మధ్య కాల్పుల విరమణ

ఫలించిన ఇరుదేశాల మధ్య చర్చలు



2

## నువ్వొద్దు.. నీ పాలనొద్దు



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యతిరేకంగా నో కింగ్స్ నిరసనలు

నిరంకుశత్వాన్ని సహించమని మిన్నంటిన ప్రజాగ్రహం

2

## జనవరి 21 నుంచి జేఈఈ మెయిన్

ఏప్రిల్ ఒకటి నుంచి 2వ సెషన పరీక్షలు

షెడ్యూల్‌ను ప్రకటించిన ఎన్‌టీఏ

2



RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే
QUICK TODAY
సోమవారం 20 అక్టోబర్ 2025
quicktodaynews.com


# భూసమస్యలకు శాశ్వత పరిష్కారం



లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. "ఎల్లప్పుడూ రైతులకు అండగా నిలవాలి. రైతు రాజు కావాలంటే మీరు చేసే పనుల్లో నిజాయితీ ఉండాలి. రైతుకు అన్యాయం చేస్తే మన కుటుంబ సభ్యులకు అన్యాయం చేసినట్టే. మీరంతా కష్టపడితే తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరొస్తుంది. ఆ గురుతరమైన బాధ్యత మీ భుజస్కందాలపై పెట్టి గ్రామాలకు, తండాలకు పంపిస్తున్నాం. రాష్ట్రంలో వ్యవసాయ యోగ్యమైన 1 కోటి 60 లక్షల ఎకరాల భూములు యజమానుల వద్ద ఉంది. 140 సంవత్సరాలుగా వివిధ చట్టాలు అమలులోకి వచ్చినప్పటికీ సమస్యలు ఇంకా పరిష్కారం లభించలేదు. సరిహద్దుల విషయంలో ఏ రైతు కూడా పరిష్కారం కాకుండా ఇబ్బంది పడొద్దని మిమ్మల్ని నియమించడం జరిగింది. తెలంగాణ ప్రజలకు కన్న తల్లిపై ఎంత మమకారం చూపిస్తారో గ్రామంలో తమ భూమి మీద అదే మమకారం చూపిస్తారు. భూ యజమానుల సరిహద్దులను పరిరక్షించే బాధ్యత మీపై పెట్టాం. దేశంలోనే మొదటి స్థానంలో ఉండే విధంగా ఒక అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ సంకల్పానికి మీరంతా సహకరించాలి. రాష్ట్ర భవిష్యత్తు కోసం ప్రణాళికలు రచించుకోవాలని తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌తో ముందుకు వెళుతున్నాం. మీరంతా విజన్‌లో భాగస్వాములు కావాలి. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ ఆర్థిక శక్తిగా 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న లక్ష్యం చేరుకోవాలంటే మీ సహకారం ఉండాలి" అని కోరారు.

తరువాయి పేజీ..



## అయోధ్యలో దీపోత్సవం రికార్డు

<



చేపట్టిన ఈ మహత్తర ఘట్టాన్ని వీక్షించిన గిన్నిస్ బుక్ ప్రతినిధులు ఫిదా అయిపోయారు. మెగా దీపోత్సవాన్ని అద్భుతంగా నిర్వహించినందుకు యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిథ్యనాథ్ కు గిన్నిస్ సర్టిఫికెట్లు అందజేశారు. చోటీ దివాలీని పురస్కరించుకొని.. సరయూ నది ఒడ్డున ఒడిశా పర్యాటక శాఖ, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం సంయుక్తంగా దీపోత్సవాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా 2,6,17,215 దీపాలను వెలిగించారు. అంతేకాదు హారతి కార్యక్రమంలో భక్తులు అశేషంగా పాల్గొనడం కూడా గిన్నిస్ బుక్ రికార్డులో నమోదైంది.



## సదర్.. యాదవ సోదరుల ఖదర్



పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో యాదవులు కీలక పాత్ర పోషిస్తున్నారని, వారికి ప్రభుత్వంలో తగిన ప్రాతినిథ్యం, సముచిత స్థానం కల్పిస్తామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. హైదరాబాద్ ఇందిరా పార్క్ – ఎన్టీఆర్ స్టేడియంలో యాదవ సోదరులు శ్రీకృష్ణ సదర్ సమ్మేళన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదర్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. నమ్మిన వారికోసం ఎంత కష్టమొచ్చినా, నష్టమొచ్చినా యాదవులు అండగా నిలబడుతారని, వారి అండతోనే హైదరాబాద్ ప్రపంచ పెట్టుబడులకు ఆదర్శ నగరంగా మారిందని ప్రశంసించారు. యాదవ సోదరుల ఖదర్ హైదరాబాద్ సదర్ అని, ఎంతో చరిత్ర కలిగిన సదర్ ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరినప్పుడు వెంటనే ఆమోదించడమే కాకుండా నిధులు కేటాయించామని గుర్తుచేశారు. యాదవుల సహకారంతోనే తెలంగాణ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి, వాకిటి శ్రీహరి, హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు, సదర్ సమ్మేళన్ ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నువ్వొద్దు.. నీ పాలనొద్దు

### అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యతిరేకంగా నో కింగ్స్ నిరసనలు

### నిరంకుశత్వాన్ని సహించమని మిన్నంటిన ప్రజాగ్రహం

**వాషింగ్టన్, అక్టోబర్ 19:**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిరంకుశత్వాన్ని సహించమని లక్షలాది అమెరికన్లు శనివారం రోడ్లు, వీధుల్లో నినదించారు. ఆయనకు, ఆయన పరిపాలన, విధానాలకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా 50 రాష్ట్రాలలోని 2,500కు పైగా ప్రాంతాల్లో నో కింగ్స్(రాజులు లేరు) నిరసనలు ప్రారంభమయ్యాయి. ట్రంప్ నిరంకుశత్వాన్ని తమ నిరసన సవాల్ చేస్తుందని నిర్వాహకులు ప్రకటించారు. తన పాలనకు ఎదురులేదని ట్రంప్ భావిస్తున్నారని నో కింగ్స్ నిరసన నిర్వాహకులు తమ వెబ్‌సైట్‌లో పేర్కొన్నారు. అమెరికాలో రాజులు లేరు. అరాచకానికి, అవినీతికి, క్రూరత్వానికి మేము లొంగేది లేదు అని నిర్వాహకులు స్పష్టం చేశారు. అయితే ఇవి అమెరికా విద్వేష నిరసనలని కొందరు రిపబ్లికన్లు అభివర్ణించారు. నేషనల్ గార్డులను బయటకు రప్పించాల్సిన సమయం ఆసన్నమైందని కన్సాస్ సెనేటర్ రోజెర్ మార్షల్ చెప్పారు. ఇవి ఆంటిఫాతో ముడిపడిన ప్రదర్శనలు కావడంతో నేషనల్ గార్డు బలగాలు అవసరమని ఆయన తెలిపారు. నిరసనలు శాంతియుతంగా జరగాలని తాను ఆశిస్తున్నప్పటికీ అనుమానమేనని ఆయన వ్యాఖ్యానించారు. అధ్యక్షుడు ట్రంప్ విధానాలకు వ్యతిరేకంగా నిరసనలు తలపెట్టడాన్ని డెమోక్రాట్లు కూడా ఖండించారు. ట్రంప్ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా లక్షలాదిమంది ప్రజలు ఎక్కడికక్కడ సమూహాలుగా ఏర్పడి రోడ్ల మీద నిరసనలు తెలియచేస్తున్నారు. అయితే తాను చక్రవర్తిని కాదని ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ట్రంప్ వ్యాఖ్యానించారు.

## జనవరి 21 నుంచి జేఈఈ మెయిన్

### ఏప్రిల్ ఒకటి నుంచి 2వ సెషన పరీక్షలు

### షెడ్యూల్‌ను ప్రకటించిన ఎన్‌టీఏ

**న్యూఢిల్లీ, అక్టోబర్19:**

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) జేఈఈ మెయిన్ 2026 పరీక్షల తేదీలను ప్రకటించింది. ఈ పరీక్షలు జనవరి, ఏప్రిల్‌లో రెండు సెషన్‌లో జరుగనున్నది. తొలి సెషన్ జనవరి 21 నుంచి 30 మధ్య జరుగనుండగా.. రిజిస్ట్రేషన్ ప్రక్రియ అక్టోబర్‌లో ప్రారంభం కానుంది. అభ్యర్థులు jeemain.nta.nic.inలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చెప్పింది. ఏప్రిల్ ఒకటి నుంచి 10 మధ్య రెండో సెషన్ పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొంది. అయితే, పరీక్షలకు సంబంధించిన ఖచ్చితమైన తేదీలను త్వరలోనే ప్రకటించనున్నది. వచ్చే ఏడాది ఎక్కువ మంది అభ్యర్థులకు అవకాశం కల్పించేందుకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పలు చర్యలు తీసుకుంది. పరీక్షకు భారీ సంఖ్యలో అభ్యర్థులు హాజరు కానున్న నేపథ్యంలో ఎగ్జామ్స్ నగరాల సంఖ్యను పెంచడంపై దృష్టి పెట్టింది. అభ్యర్థులు ఎక్కువగా దూరం ప్రయాణించాల్సిన అవసరం లేకుండా కేంద్రాలను పెంచబోతున్నది. దివ్యాంగులైన అభ్యర్థులు పరీక్షను సౌకర్యవంతంగా రాసేందుకు అవసరాలను తీర్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నది. ఇదిలా ఉండగా.. జేఈఈ పరీక్షను సజావుగా నిర్వహించడంలో భాగంగా అర్హత కలిగిన అభ్యర్థులంతా ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకొనే ముందుగానే అవసరమైన అన్ని పత్రాలను అప్‌డేట్ చేసుకోవాలని ఎన్‌టీఏ సూచించింది. దాంతో దరఖాస్తుల ప్రక్రియ, తదుపరి దశల్లో ఎదురయ్యే ఇబ్బందులు తొలగిపోతాయని.. దరఖాస్తుల తిరస్కరణతో పాటు పలు సమస్యలు ఉత్పన్నం కావని చెప్పింది. ఆధార్‌లో అభ్యర్థి పేరు, పుట్టిన తేదీ, లింగం, ఫొటో, చిరునామా సరిచూసుకోవాలని.. ఆధార్‌లో ఏవైనా మార్పులుంటే ఉడాయ్ మార్గదర్శకాలు పాటించాలని చెప్పింది.

## అందరి లెక్కలు తేలుస్తాం

### మళ్లీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ కావాల్సిందే

### జూబ్లీహిల్స్ నుంచే మన ప్రస్థానం ఆరంభం

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్, అక్టోబర్19 (క్విక్ టుడే న్యూస్):**

కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావ్సాలిందేనని.. తెలంగాణ మళ్లీ పట్టాలు ఎక్కాల్సిందేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. ఇంతకు ముందు లెక్క ఉండదని.. అందరి లెక్కలు తేలస్తామన్నారు. రాజేంద్ర నియోజకవర్గానికి చెందిన మాజీ డీసీఎంఎస్ చైర్మన్, మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్, ఆయన కుమారుడు పెద్దషాపూర్ మాజీ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్, 2018లో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీచేసిన అంజిబాబు దంపతులు తమ అనుచరులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తెలంగాణ భవన్‌లో ఆదివారం వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఆక్రమణల పేరుతో పేదల ఇండ్లను కూలుతున్నారని.. ఇప్పటివరకు ఒక్క బడా వ్యక్తి ఇంటిని కూల్చలేకపోయిందని.. మూసీకి అడ్డంగా కడుతున్నవారిని ఎవరూ పట్టించుకోవట్లేదని విమర్శించారు. బడా నేతల ఇళ్లు కూల్చివేసేందుకు హైడ్రాకు దారి దొరకడం లేదని.. కానీ, పేదల వద్ద నివాస పత్రాలు ఉన్నా రాత్రికి రాత్రే కూల్చివేస్తున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్ సోదరుడు తిరుపతి రెడ్డి ఇల్లు చెరువులోనే ఉందని.. ఆ ఇంటి జోలికి మాత్రం వెళ్లడం లేదన్నారు. పట్నం మహేందర్‌రెడ్డి గెస్ట్‌హౌస్ చెరువులో ఉన్నా పట్టించుకోవడం లేదన్నారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వివేక్ ఇళ్లు చెరువులోనే ఉన్నా వాటిని ముట్టుకోవడం లేదని.. కేవీపీ రామచంద్రరావు ఇంటి జోలికి కూడా వెళ్లడం లేదని.. పెద్ద ఇండ్ల అడ్రస్‌లు కూడా హైడ్రాకు తెలియదంటూ సెటైర్లు వేశారు. పేదల ఇళ్లు కూలిస్తే అడిగేవారే లేరని భావిస్తున్నారన్నారు. పెద్దల వద్ద డబ్బులు గుంజి బెదిరింపులకు దిగుతున్నారని.. రియల్ ఎస్టేట్ కుప్పకూలడానికి ప్రభుత్వ విధానాలే కారణమని మండిపడ్డారు. ఈ దిక్కుమాలిన ఆలోచనలు, విధానాలతోనే రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ కుప్పకూలిపోయిందని విమర్శించారు. అధికారంలోకి రాగానే సీఎం మొదట దెబ్బకొట్టింది రాజేంద్రనగర్ నియోజకవర్గాన్నేనన్నారు. 2023 కేబినెట్ భేటీలో 400 కిలోమీటర్ల మెట్రో మంజూరు చేశామని.. ఎయిర్‌పోర్టు మెట్రోకు టెండర్లు పూర్తి చేస్తే రేవంత్ వచ్చాక రద్దు చేశారని.. తనకు భూములు ఉన్నాయనే అనుమానంతో ఆ పని చేశారని విమర్శించారు.

## పాక్-ఆఫ్ఘాన్ మధ్య కాల్పుల విరమణ

### ఫలించిన ఇరుదేశాల మధ్య చర్చలు

**న్యూఢిల్లీ, అక్టోబర్19:**

అఫ్ఘానిస్థాన్–పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలకు తెరపడింది. ఇరు మధ్య జరిగిన శాంతి చర్చలు ఫలించాయి. ఖతార్, టర్కీ మధ్యవర్తిత్వంలో దోహా వేదికగా జరిగిన చర్చల్లో తక్షణ కాల్పుల విరమణకు అంగీకరించాయి. ఈమేరకు ఖతార్ విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రకటన విడుదల చేసింది. రెండు దఫాలుగా జరిగిన ఈ చర్చల్లో శాశ్వత శాంతి, స్థిరత్వం కోసం ఇరుదేశాలు తక్షణ కాల్పుల విరమణకు అంగీకరించాయని పేర్కొంది. ఈ చర్చల్లో ఇరుదేశాలకు చెందిన రక్షణ మంత్రులు పాల్గొన్నారని తెలిపింది. కాగా, ఇరు దేశాల మధ్య కుదిరిన 48 గంటల తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందానికి తూట్లు పొడుస్తూ అఫ్ఘనిస్థాన్‌పై పాక్ శుక్రవారం అర్ధరాత్రి వైమానిక దాడులకు పాల్పడింది. ఈ దాడిలో ముగ్గురు స్థానిక క్రికెటర్లు సహా 10 మంది ప్రాణాలు కోల్పోయినట్టు అధికారులు తెలిపారు. ఈ విషయాన్ని పాక్ భద్రతాధికారులు కూడా ధ్రువీకరించారు. అయితే, తాము చేసిన ఈ దాడుల్లో డజన్ల మంది సాయుధ దళాల సిబ్బంది మరణించారని, పౌరులెవరూ ప్రాణాలు కోల్పోలేదని పేర్కొన్నారు. ఈ ఘటనపై తీవ్రంగా స్పందించిన అఫ్ఘనిస్థాన్ క్రికెట్ బోర్డు త్వరలో పాకిస్థాన్, శ్రీలంకతో జరగనున్న ముక్కోణపు సిరీస్ నుంచి తప్పుకుంటున్నట్టు ప్రకటించింది. పాకిస్థాన్ సరిహద్దుకు సమీపంలోని పక్తికా ప్రావిన్సులోని జిల్లాలపై పాక్ వైమానిక దాడులకు దిగినట్టు అధికారులు తెలిపారు. పాక్ దాడుల్లో మరణించిన ముగ్గురు క్రికెటర్లను కబీర్, సిబ్‌ఘుహతుల్లా, హరూన్‌గా గుర్తించారు. వీరు ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ కోసం ప్రొవిన్షియల్ రాజధాని అయిన షరానాకు వెళ్లి తిరిగి ఉర్గున్ జిల్లాలోని తమ ఇంటికి చేరుకోగా పాక్ దాడుల్లో మరణించారు. ఈ దాడుల్లో మరో ఐదుగురు మరణించారని, ఏడుగురు గాయపడ్డారని అఫ్ఘనిస్థాన్ క్రికెట్ బోర్డు తెలిపింది.

## 21ఏళ్లకే ఎమ్మెల్యే, ఎంపీ

### ఇందుకు అసెంబ్లీలో తీర్మానం చేస్తాం

### రాజీవ్‌గాంధీ సద్భావన యాత్ర సంస్మరణ సభలో సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, అక్టోబర్19 (క్విక్ టుడే న్యూస్):**

దేశంలో ఎమ్మెల్యే, ఎంపీగా పోటీ చేయాలంటే అర్హత వయసు 25 ఏళ్లుగా ఉందని, ప్రస్తుతం 21 ఏళ్లకే ఐఏఎస్, ఐపీఎస్‌లు తయారై దేశాన్ని నడిపిస్తున్నారని సీఎం రేవంత్ అన్నారు. అలాంటప్పుడు 21 ఏళ్లకే ఎమ్మెల్యేగా ఎందుకు పోటీ చేయకూడదని ప్రశ్నించారు. రాజీవ్‌గాంధీ హయాంలో ఓటుహక్కును 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించారని గుర్తు చేశారు. ఓటుహక్కు 21 ఏళ్లు ఉన్నప్పుడు ఎన్నికల్లో పోటీకి 25 ఏళ్లుగా ఉందని, ఓటుహక్కు 18 ఏళ్లుగా మారినప్పుడు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి 21 ఏళ్లకు పోటీ చేసే విధంగా రాజ్యాంగ సవరణ చేయాలని రేవంత్ రెడ్డి అన్నారు. చార్మినార్ వద్ద రాజీవ్‌గాంధీ సద్భావన యాత్ర సంస్మరణ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, టీపీసీసీ మహేశ్‌కుమార్, మల్లు రవి, హనుమంతరావు పాల్గొన్నారు. 21 ఏళ్లకే ఎమ్మెల్యేగా పోటీ ఎమ్మెల్యేగా 21 ఏళ్లకే పోటీ చేసేలా అసెంబ్లీ సమావేశాల్లో తీర్మానం ఆమోదింపజేస్తామని సీఎం రేవంత్ వెల్లడించారు. సీడబ్ల్యూసీ సభ్యుడిగా కాంగ్రెస్ పార్టీలోనూ సవరణ అమలు చేయాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలోనూ మార్పులకు కృషి చేయాలని సల్మాన్ ఖుర్షీద్ కోరుతున్నట్లు తెలిపారు. దేశాన్ని నడిపేందుకు యువకులకు అవకాశం ఇవ్వాలని, 21 ఏళ్లకు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ కోసం సల్మాన్ ఖుర్షీద్ బాధ్యత తీసుకోవాలని కోరారు.